## రైతుల కరెంట్ కష్టాలు తీరినయ్



కరీమాబాద్, నవంబర్ 23: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి కరెంట్ సరిగా ఉండకపోయేది. కరెంట్ కోసం బాయిల కాడనే కాపలా ఉండేది. ఒక్కో సారి రాత్రి సమయంలో మోటర్లు ఆన్ చేయడానికి వెళ్లినప్పుడు విషపురుగుల బారిన పడి రైతులు చనిపోయేవారు. కరెంట్ షాక్ కూడా కొట్టేది. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ రైతులకు మంచి చేస్తున్నడు. పొలం కాడికి ఎప్పుడొచ్చినా త్రీఫేజ్ కరెంట్ ఉంటున్నది. దీంతో పంటలకు నీరు సరిగా పారిస్తున్నాం. మా బాధలు తప్పినయ్. బీఆర్ఎస్ సర్కారుతోనే కరెంట్ కష్టాలు తీరినయ్. రైతుల కోసం సీఎం సారు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మళ్ల కాంగ్రెస్ వస్తే పాత రోజులే వస్తాయి. దీంతో రైతులు కష్టాలు పడే ప్రమాదం ఉంది.

**- చందు రాజు, కమ్మరిపల్లి, ఖిలావరంగల్ మండలం**

## ధరణితో భూమి పదిలం



మడికొండ: మన ముఖ్యమంత్రి కేసీఆర్ సారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో మా భూములు పదిలంగా ఉన్నాయి. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో చానా మార్పులు తీసుకొచ్చింది. దీంతో రిజిస్ట్రేషన్ సులభతరం అయింది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి తీసేసి వేరే దాన్ని తీసుకొస్తామంటే మా భూములకు రక్షణ పోతది. రైతులకు అండగా ఉంటున్న కేసీఆర్ మరొక్క మారు గెలిస్తే రైతులు బాగుపడుతరు. అన్నదాతల కోసం కేసీఆర్ చానా చేసిండు. పటేల్, పట్వారీ కాలం నాటి వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని రేవంత్ రెడ్డి చెప్పుతున్నడు. ఎక్కడ ఉన్నా మా భూముల వివరాలను ధరణితో సులభంగా తెలుసుకోగలుగుతున్నాం.

**- దాసరి అనిల్, తరాలపల్లి, కాజీపేట మండలం**



# మరింత సేవ చేస్తా

- **మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి**
- **సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ప్రజా సేవ చేసే భాగ్యం కలిగింది**
- **రెండోసారి వస్తున్నా.. ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి**
- **వ్యాపారులు, కార్మికుల మద్దతు సంతోషంగా ఉంది**
- **కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలి**
- **బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్**
- **ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో విస్తృత ప్రచారం**

కాశీబుగ్గ, నవంబర్ 23: తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం ఆయన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. తనకు మార్కెట్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల నుంచి ఆశీర్వాదం లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దడువాయిలు, గుమస్తాలు, కార్మికులు, పత్తి, మిర్చి వ్యాపారులు, చాటకూలి మహిళలు, ఇతర కార్మికులతో సమావేశమై కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినందుకే తూర్పు నియోజకవర్గాన్ని రూ. 4100 కోట్లతో గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తనకు ప్రజా సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. వరంగల్‌లో ఇన్నర్ రింగ్‌రోడ్డు తీసుకొచ్చామని, రాబోయే రోజుల్లో రింగ్‌రోడ్డు చుట్టూ కంపెనీలు నెలకొల్పేలా తాము ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. చాంబర్‌కు స్థలాన్ని కేటాయించామని, త్వరలోనే పక్కా భవనం నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని చెప్పారు. అన్ని వర్గాల వారు తనకు సంపూర్ణ మద్దతు పలికినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం మార్కెట్ మొత్తం కలియతిరిగి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చాంబర్ మాజీ అధ్యక్షుడు, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, అడ్తి, ఖరీదు వ్యాపారులు తోట నర్సింగరావు, గజ్జెల రామకృష్ణ, పోతు కుమారస్వామి, కొత్త కిశోర్‌కుమార్, నల్ల సాంబయ్య, మొగిలి చంద్రమౌళి, మిరిపెల్లి రాజ్‌కుమార్, ఇనుముల మల్లేశం పాల్గొన్నారు.



24వ డివిజన్‌లో స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ ఆకుతోట తేజస్వినీ శిరీష్ దంపతులు

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ కోరారు. బుధవారం రాత్రి 24వ డివిజన్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ ఆకుతోట తేజస్వినీ శిరీష్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతూ నన్నపునేనికి వీరతిలకం దిద్దారు. ఎంపీ పసునూరి దయాకర్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్‌తో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ.. తూర్పులో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. పాపయ్యపేట బొడ్రాయిని దగ్గర ఉండి నిలబెట్టే జిమ్మెదారి తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పందికొండ శివరాజ్, నాయకుడు తోట హరీష్, ఎన్నికల ఇన్‌చార్జి దాచెపల్లి సీతారాం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం, నరేందర్‌ను గజమాలతో సత్కరిస్తున్న వ్యాపారులు

# 'నన్నపునేని'ని మరోమారు ఆశీర్వదించాలి

- **ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతల అభ్యర్థన**
- **వాడవాడలా పార్టీ మ్యానిఫెస్టోపై అవగాహన**
- **కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి**

గిర్మాజీపేట/కరీమాబాద్/పోచమ్మమైదాన్/ఖిలావరంగల్, నవంబర్ 23: వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని పార్టీ నేతలు కోరారు. ఈ మేరకు గురువారం 25, 26, 28, 33 డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే, 25వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు జన్ను శ్యామ్, 26వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత కొరివి పరమేశ్వర్, 33వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మీరిపెల్లి వినయ్‌కుమార్, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, కర్నె నరేశ్, జన్ను అనిల్, జంగేటి సుకన్య, ఎం కృష్ణంరాజు, జన్ను కరుణాకర్, జన్ను రవి, ఎండీ ఫర్వీన్, ఎండీ నాయజ్ పాల్గొన్నారు. అంతేకాకుండా అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. వెలిదె శివమూర్తి, కోరె రవికుమార్ పాల్గొన్నారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో నన్నపునేని గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత పలు కుల సంఘాలతో తీర్మానాలు చేయించి నరేందర్‌కు మద్దతు తెలిపేలా కృషి చేశారు. వరంగల్ 37వ డివిజన్‌లోని తూర్పు కోట, యాదవవాడ, కొత్తగడ్డ, ముదిరాజ్‌వాడ, పెరికవాడ, మైనారిటీ కాలనీ, గిరిప్రసాద్‌నగర్, పడమరకోట, దళితవాడలో కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్, శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, విజయ్, ఉల్ఫత్, బిల్లా రవి, కరుణాకర్, శ్రీధర్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.



కరీమాబాద్: ప్రచారంలో పాల్గొన్న 40వ డివిజన్ నాయకులు



గిర్మాజీపేట: 25వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కరీమాబాద్: 32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ, నాయకులు



కరీమాబాద్: 41వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పద్మ



ఖిలావరంగల్: గిరిప్రసాద్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సువర్ణ



పోచమ్మమైదాన్: ఇంటింటా ప్రచారం చేస్తున్న 21వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్